రిపోర్టర్లు కావలెను

'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
M : akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష దైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనుగొండ సతీష్ సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్సరెడ్డి సెల్ : 9059188532



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు, దస్తావేజుల నకల్, మార్కెట్ వ్యాల్యూ, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.



పబ్లిష్ : తెలంగాణ | బుధవారం 25 -06-2025 | సంపుటి : 01 సంచిక :196 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla





# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

## పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్

- 18 నెలల కాంగ్రెస్ పాలన గోల్డెన్ పీరియడ్
- రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది
- కులగణనతో మోడీకి సవాల్ విసిరిన ఘనత మనదే
- నామినేటెడ్ పోస్టులు పొందిన వారు బాగా పనిచేయాలి

**పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై వేటుకు వెనకాడం**

హైదరాబాద్, జూన్24 (ఆకాంక్ష ): పదేళ్లపాటు తెలంగాలో కాంగ్రెస్‌దే అధికారమని, మరోమారు అధికారంలోకి తీసుకుని వచ్చేలా పార్టీనేతలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు బాధ్యతలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 18 నెలల కాంగ్రెస్ పాలన నిజంగానే గోల్డెన్ పీరియడ్ అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని చెప్పారు.'మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను.

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష
- పటిష్టంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్,జూన్(ఆకాంక్ష ): చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యంత వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు.



మిగతాది 2 లో...

## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

- విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ



పుణె,జూన్24(ఆకాంక్ష ): అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర

మిగతాది 2 లో...

## గాంధీభవన్‌లో వాడీవేడిగా పిఎసి సమావేశం

లోక్ల బాడీ ఎన్నికలపై ప్రధానంగా చర్చ



హైదరాబాద్,జూన్24(ఆకాంక్ష ): గాంధీ భవన్ లో మంగళవారం పీఏసీ మీటింగ్ వాడీవేడిగా జరిగింది. తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,

## విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం

- రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు
- రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాం: తుమ్మల



హైదరాబాద్,జూన్24(ఆకాంక్ష ): సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డిలా వ్యవసాయంపై ఇంత సాహసోపేతమైన నిర్ణయం ఎవరూ తీసుకోలేదని అన్నారు. కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ నేతలు రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్నవారు కూడా తమపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రూ.2లక్షల్లోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నామని.. అలాగే చేశామని గుర్తుచేశారు. రైతునేస్తం సభలో ఆయన మాట్లాడుతూ..తమను విమర్శించే హక్కు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని చెప్పారు. బీజేపీ కూడా కేంద్రంలో రూ. 4లక్షలు రుణమాఫీ చేయాలని సవాల్ విసిరారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఐదు నెలల వరకు కూడా రైతుబంధు వేయలేదని.. కానీ ఇప్పుడు తమ ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా తొమ్మిది రోజుల్లోనే రూ.9వేల కోట్ల

మిగతాది 2 లో...

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం:9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ

- సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్
- రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,జూన్24(ఆకాంక్ష ): కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల



రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

మిగతాది 2 లో...

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంఙ్మూలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ

హైదరాబాద్,జూన్24(ఆకాంక్ష ): దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం

మిగతాది 2 లో...

## రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

- 9 రోజుల్లో 9వేలకోట్లు ఖాతాల్లో జమ
- దేశంలో గ్రీన్ రివల్యూషన్ ఘనత కాంగ్రెస్‌దే
- రైతు భరోసా విజయోత్సవ సభలో డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్,జూన్24(ఆకాంక్ష ): చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లికించదగ్గ రోజు, ఈరోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పి రుజువు చేసుకున్నామని అన్నారు. 70 లక్షల మంది రైతులకు తొమ్మిది రోజుల్లో రూ. తొమ్మిది వేల కోట్లు వారి ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. సచివాలయం ముందు ఏర్పాటు చేసిన రైతు భరోసా విజయోత్సవ

మిగతాది 2 లో...

# కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నాం. 93.7లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలకు రూ. 95,351 కోట్లు ఖర్చు చేస్తున్నాం అని చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని.. మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయనున్నామని స్పష్టం చేశారు. 'నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి పాఠశాల 25 ఎకరాల్లో.. 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

## రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

సభలో ఆయన మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన మహాను భావుడు రాజీవ్ గాంధీ అన్నారు. వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వ్యవసాయమని తెలిపారు. రైతులకు మద్దతు ధర ఇచ్చింది కాంగ్రెస్, రైతులకు నిధులు ఇవ్వాలని చెప్పింది కాంగ్రెస్.. దేశంలో గ్రీన్ రెవల్యూషన్ తెచ్చింది కాంగ్రెస్ అని చెప్పారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని.. భూమి లేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పామన్నారు. రైతులకోసం బీఆర్ఎస్ ఏమీ చేయలేదని.. రైతులకు ఇవ్వాల్సిన అన్నింటినీ బంద్ చేసిందని విమర్శించారు. రైతు బంధు పేరుతో అరకొర నిధులు వేశారని ఆరోపించారు. చెప్పిన మాట ప్రకారం తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని రైతులు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. 'సంక్షోభం నుంచి సంక్షేమం వైపు వెళ్తున్నాము. ఇతర రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. రాజీవ్ గాంధీ సూచనల మేరకు ముందుకు వెళ్తున్నాము. కొంతమంది కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు. 25 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు ఇతర పార్టీలకు లేదు. నాడు మన్మోహన్ సింగ్ చేశారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం చేసింది. అప్పటి ప్రభుత్వాలు నెలల తరబడి రైతుబంధు అన్నారు. పూర్తిగా కూడా చేయలేదు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా వేశాము. కష్టాలు, ఇబ్బందులు ఉన్నా నిధులు విడుదల చేశాం. పాత పథకాలు ఏవీ తీసివేయలేదు. గ్రామీణ తెలంగాణ మా గుండెల్లో ఉంటుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లక్ష కోట్లు రైతులకు ఖర్చు చేశాం. మాకు ప్రజలు ఐదు సంవత్సరాలు ప్రజలు సమయం ఇచ్చారు. మేము ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చి ప్రజల ముందుకు వెళతాం.' అని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు.

## విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం

రైతు భరోసా ఇచ్చామని ఉద్ఘాటించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తామంటే కొందరు నేతలు నమ్మలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పాత పథకాలు కొనసాగిస్తూనే కొత్త పథకాలు తెస్తున్నామని వెల్లడించారు. ఏడాది కాలంలోనే రేవంత్ ప్రభుత్వం రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులను మరువబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ఇంకా చాలా పథకాలు తీసుకురాబోతుందని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలు అమలు చేసిన తర్వాతనే తమకు ఓటు వేయమని అడుగుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నిజంగానే ఈరోజు దేశ చరిత్రలో లిఖించదగిన రోజని తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే రూ.9000 కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం దేశ చరిత్రలో ఇంతవరకు ఎక్కడ జరగలేదని చెప్పారు. 'వ్యవసాయం అంటే కాంగ్రెస్. వ్యవసాయం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్ట్‌లు కట్టిందే కాంగ్రెస్. రైతుల కోసం ఉచిత కరెంట్‌ని, గిట్టుబాటు ధరను తెచ్చిందే కాంగ్రెస్. హరిత విప్లవాన్ని తెచ్చిందే కాంగ్రెస్. ఏ రాజకీయ పార్టీ వ్యవసాయం, రైతుల గురించి ఆలోచించలేదు. రైతుల కోసం బీఆర్ఎస్ ఏమి చేయలేదు. అందరి ఖాతాల్లో రూ.9000 కోట్లు వేస్తామని చెప్పామని.. అలానే వేశాం అని పేర్కొన్నారు.

## గాంధీభవన్‌లో వాడీవేడిగా పిఎసి సమావేశం

పీసీసీ చీఫ్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, పీసీసీ కార్యవర్గం పాల్గొన్న ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్ లో ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ నిర్మాణంపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బూత్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టతకు పని చేయాలని.. అందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్ళాలనీ పీసీసీ కి సూచన చేసినట్లు తెలిపారు. ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చించామని అన్నారు. ఈ కాలాన్ని గో÷–డలెన్ పీరియడ్ గా పీఏసీ అభినందనలు తెలిపిందని చెప్పారు. పంట నష్ట పరిహారాన్ని గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదని.. కానీ ప్రజా పాలనలో రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పథకాలు అమలు చేస్తున్నామని.. ఈ ప్రభుత్వ పథకాలు ఇంటింటికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని భట్టీ తెలిపారు. పీఏసీ మీటింగ్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన సన్నాహాలను తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ అడిగి తెలుసుకున్నారు. ఉప ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిందేనని ఆమె సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందర్నీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కు ఎవరిని నియమిస్తున్నారని అడిగిన ప్రశ్నకు.. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని సీఎం రేవంత్ చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని ఆదేశించారు. పార్టీ నిర్ణయించి అభ్యర్థిని ప్రకటించే వరకు ఎవరూ కామెంట్స్ చేయొద్దని సూచించారు. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ గా చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతుందని తెలిపారు. వీలైనంత త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని.. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బాధ్యతలు మంత్రులు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.




# ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

# కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్



కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారం నాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకొనేందుకు ఉపయోగపడుతుంది.

# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి. పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం అని సీఎం అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే పక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అదే పక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు. మరోవైపు నిన్న గాంధీ భవన్‌లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్‌లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అందరి అభిప్రాయం తీసుకుంటుందని. అందరినీ గౌరవిస్తుందన్నారు. ఇది పార్టీ ఆఫీసా ఇంకా ఏమైనానా అని గాంధీభవన్ ఆఫీస్ బేరర్స్‌ను ప్రశ్నించారు. ఇష్టా రీతిలో నిరసనలు చేస్తుంటే ఏం చేస్తున్నారు అని సీఎం ప్రశ్నించారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని సీఎం హెచ్చరించారు. అలాగే ఇంచార్జ్ మంత్రుల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే భాధ్యత ఇంచార్జ్ మంత్రులకు అప్పగించినా చేయడం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం గెలిచేలా ఇంచార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల దగ్గర ఫండ్స్ పెట్టామని, వాటిని సరిగ్గా ఉపయో గించడం లేదని పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.



# పోత్కపల్లి పోలీసుల చొరవతో రికవర్ అయిన రూ.28 వేల విలువైన మొబైల్ ఫోన్



**ఓదెల, పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్):** పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు రికవర్ చేసి బాధితునికి అప్పగించిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే%ా% అనిల్ అనే వ్యక్తి తన విలువైన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నట్లు పోలీసులకు సమాచారం అందించాడు. అతని ఆధార్ కార్డు, ఫోన్‌కు సంబంధించిన ఐఎంఐ నెంబర్లను %జజు×=% పోర్టల్ (%ఱఱ.ఎవఅఆ.స్త్రశీఙ.ఱఅ%) ద్వారా నమోదు చేయగా, సంబంధిత మొబైల్ బ్లాక్ అయ్యింది. %జజు×=% సంస్థ ట్రేసింగ్ సాంకేతికత ద్వారా ఫోన్%ూ×వీ% డేటాను గుర్తించి, మొబైల్ వినియోగిస్తున్న వ్యక్తిని గుర్తించారు. ఆ వివరాల ఆధారంగా పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేశ్ సాహసికంగా చర్యలు తీసుకొని మొబైల్‌ను రికవర్ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్‌ను బాధితునికి అధికారికంగా అప్పగించారు. ఫోన్ విలువ దాదాపు రూ.28,000/- అని బాధితుడు వెల్లడించాడు. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేశ్ మాట్లాడుతూ, ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నపుడు నిరాశ చెందకూడదని, %జజు×=% పోర్టల్ ద్వారా తగిన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ఇలా చేసితే పోలీసులు సత్వరమే ట్రేస్ చేసి మొబైల్‌ను రికవర్ చేసే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కాటారం సబ్ డివిజన్ విద్యార్థులకు తక్షణమే ధృవీకరణ పత్రాలు జారీ చేయాలి:

## యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ డిమాండ్



**కాటారం(ఆకాంక్ష న్యూస్) :** కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో విద్యార్థులకు కులం, ఆదాయం, నివాస ధృవీకరణ పత్రాల జారీ విషయంలో తహసీల్దార్ల నిర్లక్ష్యంపై యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల పాఠశాల ప్రవేశాల సమయం వచ్చినా ఇంకా ధృవీకరణ పత్రాలు జారీ చేయకపోవడం వల్ల, అనేక మంది పిల్లలు ఫ్రీ స్కూల్ లో ప్రవేశానికి అవసరమైన దరఖాస్తులను సమర్పించలేక పోయారని పేర్కొన్నారు. తహసీల్దార్లు భూభారతి సదస్సుల నెపంతో సర్టిఫికెట్లను ఆమోదించక పోవడాన్ని బాపు యాదవ్ శోచనీయమని అన్నారు. జూన్ 20వ తేదీన భూభారతి సదస్సులు ముగిసినప్పటికీ ఇప్పటికీ అధికారులు స్పందించక పోవడం ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో వ్యతిరేకతను పెంచుతోందని ఆయన హెచ్చరించారు. ఇకనైనా తహసీల్దార్లు వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సంబంధిత ధృవీకరణ పత్రాలు తక్షణమే జారీ చేయాలని అక్కల బాపు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకనే ఫోన్ ట్యాపింగ్..



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ప్రేమేందర్ రెడ్డి వాంగ్మూలాలను సిట్ అధికారులు నమోదు చేశారు. 2023 నవంబర్ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 4వేల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు కనుక్కున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈటల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి బాధితుడిని తనేనంటూ ఈటల ఆరోపించారు. తన కుటుంబ సభ్యులు, డ్రైవర్లు, గన్‌మెన్‌లు ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికతో పాటు అంతకుముందు, తర్వాత కూడా ఫోన్ ట్యాపింగ్‌కి గురైనట్లు సిట్ గుర్తించింది. అలాగే.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సిట్ అధికారులకి ఫిర్యాదు చేశారు. 2020 నుంచి 2024 వరకు తన ఫోన్ సంభాషణలను రహస్యంగా తెలుసుకున్నారని ఫిర్యాదులో మాధవరం కృష్ణారావు తెలిపారు. కుట్ర పూరితంగా కేసీఆర్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేసినట్లు సిట్‌కి తెలంగాణ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెజండ్ల కిషోర్ బాబు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాలను సిట్ అధికారులకి కిషోర్ బాబు ఇచ్చారు.


# వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదు



**గుంటూరు(ఆకాంక్ష న్యూస్) :** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదు అయ్యింది. జగన్ మిర్చి యార్డ్ పర్యటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఈ వ్యవహారానికి సంబంధించి వైసీపీ కీలక నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గత ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం యార్డ్‌కు వెళ్లారు జగన్. కానీ అనుమతి లేకుండా యార్డ్‌లోకి వచ్చి వైసీపీ నేతలు నానా హంగామా సృష్టించారు. దీంతో జగన్‌తో పాటు పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫ్యాన్ పార్టీ నేతలకు 41 ఏ నోటీసులు అందజేస్తున్నారు. మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, అప్పిరెడ్డి, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు, కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేతలు పేర్నినాని, కొడాలి నాని, తలశిల రఘురాంతో పాటు జగన్‌పై గతంలోనే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లోనే కేసు నమోదు అయ్యింది. ఇప్పుడు నాలుగు నెలల తర్వాత అందుబాటులో ఉన్న నేతలకు నోటీసులు జారీ చేశారు. పిలిచినప్పుడు నల్లపాడు స్టేషన్‌కు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు.

# కొలనూరులో అమ్మకు ప్రేమతో ఒక మొక్క కార్యక్రమం

## పెద్దపెల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి..




**ఓదెల, పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** ఓదెల మండలం కొలనూరు గ్రామంలో పెద్దపెల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి రాష్ట్ర బీజేపీ అధిష్టానం పిలుపు మేరకు కొలనూరు గ్రామంలో అమ్మ ప్రేమతో ఒక మొక్క కార్యక్రమాన్ని గ్రామ దేవాలయంలో మొక్కలు నాటి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంజీవ రెడ్డి మాట్లాడుతూ 20 నెలల కాంగ్రెస్ పాలన అంతా అవినీతి, లంచాలతో జరుగుతుందని ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రెండు,మూడు ఎకరాలు ఉన్న రైతులకు తప్ప నిజమైన నిరుపేదలకు అందలేదు అన్నారు. నిరుపేదలకు పంచిన దగ్గర కాంగ్రెస్ నాయకులు లంచాలు తీసుకుంటున్నారు అని ఆరోపించారు. గ్రామ కార్యదర్శి నుంచి మొదలుకొని కలెక్టర్ వరకు ఎమ్మెల్యే తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, పోలీసు వ్యవస్థ కూడా ఎమ్మెల్యేకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాటి బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నాటి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి ఇసుక,మట్టి కు వ్యతిరేకంగా పోరాడిన విజయరామణారావు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఇసుక, మట్టి మాఫియా కు తెరలేపరన్నారు. చెరువులలో మట్టి తీయవలసిన దానికంటే అధిక లోతు తీసారన్నారు. అధికారులు సైతం పట్టించుకోలేదన్నారు. యదేచ్ఛగా ఒక సామాజిక వర్గానికి లబ్ధి చేకూరేలా మట్టి మాఫియా నడిచిందని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు నాగరాజు, ఎలిగేడు మాజీ మండల అధ్యక్షులు నారాయణస్వామి, సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి, మహేందర్, కొలనూరు మాజీ సర్పంచ్ కైరునిస తాజ్, పుల్ల సదయ్య, అనిల్ రావు, దాత రాకేష్, సత్యం,రెడ్డి శంకర్, బిక్షపతి, కొంగర అనిల్,తదితర మోర్చార్చ నాయకులు బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు



## నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్...

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఇంచార్జీ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

### పని చేయకపోతే డిమోషన్..

అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని.. ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

### పదేళ్లు అధికారం మనదే...

గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఇంకో నాలుగు సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. త్వరలోనే మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 2029 ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీలో పనిచేయని వారిని పదవుల నుంచి తొలగించాలని ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి రావాలంటే.. పార్టీ నేతల పనితీరుపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. పదేళ్లు అధికారం మనదేనని స్పష్టం చేశారు. పార్టీ పదవిని చిన్నచూపు చూస్తే వారికే నష్టమని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం జోడేదుల్లాలాగా పని చేయాలని సూచించారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని అభివర్ణించారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామని ఉద్ఘాటించారు. పార్టీ నిర్మాణంపైన టీపీసీసీ దృష్టి సారించాలని అన్నారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా పని చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

### నేతలు కలిసి పని చేయాలి..

మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు అందరూ కలిసి పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పని చేస్తేనే పదవులు వస్తాయని చెప్పారు. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి పదవులు ఇచ్చామని ఉద్ఘాటించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీల వంటి నామినేటేడ్ పోస్టులు భర్తీ చేసుకోవాలని ఆదేశించారు. పార్టీ నాయకులు క్రమశిక్షణతో వ్యవహారించాలని కోరారు. మన ప్రభుత్వ%శీ% చాలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఉద్ఘాటించారు. అనేక సామాజిక అంశాలను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో చాలా సవాళ్లు ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలు మన ముందుకు రాబోతున్నాయని వెల్లడించారు. తాను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# జూన్ 28, అమేయ దాబ్లీ పాన్-ఇండియా 'కృష్ణా' టూర్‌ను ప్రారంభం




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కేస్టోన్ ఉత్సవ్ ద్వారా అమేయ దాబ్లీ యొక్క ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పాన్-ఇండియా టూర్ ౯ కృష్ణా: మ్యూజిక్, బ్లిస్ అండ్ బియాండ్ ౯ జూన్ 28, 2025న హైదరాబాద్‌లో శిల్పకళా వేదిక హాల్లో ప్రత్యేక కచేరీకి ముందు అధికారికంగా ప్రారంభం కానుంది. ఈ ఆధ్యాత్మిక సంగీత యాత్రకు సంబంధించి అమేయ దాబ్లీ మంగళవారం మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. "నేను కార్పొరేట్ బ్యాంకింగ్ కెరీర్‌ను వదిలిపెట్టి, దేశానికి సేవ చేయాలనే పిలుపుతో సంగీతాన్ని నా మార్గంగా ఎంచుకున్నాను," అని అమేయ చెప్పారు. "మన 'ఏకం' ఫౌండేషన్ ద్వారా నేను భారత సైనికుల కోసం సరిహద్దుల పరంగా కచేరీలు ఇచ్చే అవకాశాన్ని పొందాను. సంగీతం ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తేవడమే నా ధ్యేయమన్నారు. గత 14 సంవత్సరాల్లో, అమేయ 4000కి పైగా సంగీత ప్రదర్శనలు, థియేట్రికల్స్ మరియు మ్యూజికల్స్‌ను ప్రపంచవ్యాప్తంగా అందించారు. ఆయన ప్రైవేట్ కచేరీలు కపూర్ ఖాందాన్, రాణి ముఖర్జీ %-% ఆదిత్య చోప్రా, జిందాల్ కుటుంబం, ఎమామీ గ్రూప్‌లోని అగర్వాల్ కుటుంబం లాంటి ప్రముఖుల కోసం కూడా నిర్వహించారు. అంతేకాకుండా, ఇషా అంబానీ %-% ఆనంద్ పిరామల్, రానా దగ్గుబాటి %-% మిహీకా బజాజ్ వంటి వివాహ వేడుకల్లో కూడా ఆయన సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కానీ ఈ టూర్ ఓ కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది ౯ భిన్న జీవనశైలుల్లోని ప్రజలందరికీ ఆయన ఆధ్యాత్మిక సంగీతాన్ని చేరవేస్తుంది. దేశవ్యాప్తంగా 11 నగరాల్లో జరగనున్న ఈ సంగీతయాత్రలో హైదరాబాద్ కీలకమైన మైలురాయిగా నిలుస్తోంది. కృష్ణా %-% మ్యూజిక్, బ్లిస్ అండ్ బియాండ్ ఒక సాధారణ సంగీత కార్యక్రమం కాదు ౯ అది ఒక ఆధ్యాత్మిక అనుభూతి. హైదరాబాద్ షో టికెట్లు ఇప్పుడు బుక్‌మైషోలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

# ఓయూ పరిధిలో వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీసీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# మంటగలుస్తున్న మానవ సంబంధాలు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** మానవసంబంధాలు ఎటు పోతున్నాయో తెలియడం లేదు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురి పట్ల ఓ తండ్రి ప్రవర్తించిన తీరు చూస్తుంటే అసలు బంధాలు బతికున్నాయా అని అనిపిస్తుంది. ఆడబిడ్డలకు తండ్రి అంటే వల్లమాలిన ప్రేమ. ఒకప్పుడు ఇంటి యజమానితో ఎంతో భయం, బాధ్యతతో ఉండేవారు. కానీ ఇప్పటి తండ్రులు పిల్లలతో స్నేహంగా ఉంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు. ఎన్ని కష్టాలొచ్చినా తనలోనే దాచుకుని.. తమ కన్న బిడ్డలకు మాత్రం ఏ కష్టం రానీయకుండా చూసుకుంటున్నారు తండ్రులు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే వ్యక్తి గురించి తెలిస్తే.. తండ్రంటేనే ఆడపిల్లలు భయపడి పోతారేమో. కన్న బిడ్డను రక్షించాల్సిన తండ్రే భక్షకుడిగా మారాడు. కామాంధుల చెర నుంచి కాపాడాల్సిన ఆ తండ్రి.. బిడ్డకు అంతులేని దు:ఖాన్ని మిగిల్చాడు. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం. హైదరాబాద్‌లోని బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో అమానుష ఘటన చోటు చేసుకుంది. తన రక్తం పంచుకుని పుట్టిన కన్న బిడ్డనే చెరబట్టాలని ప్రయత్నించాడు ఓ తండ్రి. మద్యం ఎలాంటి వారిని ఎలా మారుస్తుందో అందరికీ తెలిసిందే. మద్యం సేవిస్తే ఎదుట ఉంది భార్యో, కూతురో కూడా తెలియకుండా విచక్షణ మరిచి ప్రవర్తించాడు ఓ తండ్రి. స్థానికంగా ఉంటున్న నాగరాజు తాగుడుకు బానిసయ్యాడు. ఇంటిని పోషించకపోవడంతో పాటు సంపాదిస్తున్న భార్యను కూడా చిత్రహింసలకు గురిచేసేవాడు. అంతటితో ఆగకుండా కన్న కూతురిపట్ల కూడా దారుణంగా ప్రవర్తించాడు. మద్యం మత్తులో కూతురి శరీర భాగాలు తాకి వేధింపులకు గురిచేశాడు నాగరాజు. భయపడిపోయిన కూతురు పెద్దగా కేకలు వేయడంతో వెంటనే అక్కడకు చేరుకున్న తల్లి.. నాగరాజు బారి నుంచి కుమార్తెను రక్షించుకుంది. ఆపై పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఈ దారుణ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. మద్యం తాగి తరచూ తనపై, తన బిడ్డపై విచక్షణారహితంగా దాడి చేస్తాడని భార్య ఫిర్యాదు చేసింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కన్న బిడ్డపై తండ్రే ఇలాంటి దారుణానికి పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనంగా మారింది.

# అక్రమ కూల్చివేతలపై న్యూఇండియా పార్టీ ఫైర్



- బాధితులకు నష్టపరిహారం చెల్లించండి...
- లేకపోతే ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరిక....

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో గత రెండేళ్లుగా జరుగుతున్న అక్రమ కూల్చివేతలపై న్యూఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ వేముల తీవ్రంగా స్పందించారు. మార్కండేయ కాలనీలో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ %-% "పేదల ఇళ్లను, మానవ జీవనాధారాలైన షాపులు, స్థలాలను అడ్డగోలు విధ్వంసం చేస్తున్నారు. ఇది అభివృద్ధి పేరుతో నడిచే పుణ్య కార్యక్రమం కాదు. ప్రజల న్యాయహక్కులను తుంచేయడమే," అని విమర్శించారు. అశోక్ వేముల ఆరోపించిన అంశాల ప్రకారం, ఇటీవల నగరంలోని ఓల్డ్ అశోక్ టాకీస్, తిలక్ నగర్, గాంధీ మార్కెట్, బస్టాండ్, చౌరస్తా, ఎన్‌టీపీసీ గ్రీన్‌బెల్ట్, మల్కాపురం ఎస్‌టిపి, కళ్యాణ్ నగర్, రాజేష్ థియేటర్ పరిసరాలు, న్యూ ఇండియా షాపులు తదితర ప్రాంతాల్లో పేద ప్రజల ఆశ్రయాలను, వ్యాపార స్థలాలను అక్రమంగా కూల్చివేశారని పేర్కొన్నారు. ఒక్క పక్క అధికారులు ప్రజాపక్ష నాయకుల ఒత్తిడికి లొంగి ఇళ్లను కూల్చగా, మరొక పక్క అదే నేతలు మళ్లీ అనధికార అనుమతులతో అక్రమ కట్టడాలకు ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇలా 'అభివృద్ధి' పేరుతో ఒకవైపు శవాలపై ప్యాలాలు ఏరుకుంటున్నట్టుగా వ్యవహరిస్తున్నారు," అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. అశోక్ వేముల డిమాండ్ చేస్తూ చెప్పారు %-% "ప్రతి బాధిత కుటుంబానికి తక్షణమే ఇల్లు లేకపోతే కనీసం రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి. రీహాబిటేషన్, రీ సెటిల్మెంట్ లేవు. ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. ప్రజలు చైతన్యహీనులు కారు. ఈ ధ్వంసానికి పాల్పడిన అధికారులూ, పాలకులూ త్వరలోనే ప్రజా తీర్పును ఎదుర్కొంటారు. అంతేగాక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చిత్తుచిత్తుగా ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. న్యాయపరమైన సమరానికి, పోరాట కార్యాచరణకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో రామగుండం మున్సిపల్ పాలక వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అధికారుల స్పందనపై తక్షణమే రాజకీయ మరియు సామాజిక వర్గాలు దృష్టి పెట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

# తల్లి హత్యకు దారి తీసిన ఇన్‌స్టాగ్రామ్ ప్రేమ

- తల్లిని హత్య చేసిన కూతురు...
- ప్రేమ వ్యవహారమే కారణం!


**మేడ్చల్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణమైన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. ప్రేమ వ్యవహారంలో మునిగిపోయిన ఓ యువతి, తన తల్లిని విచక్షణ లేకుండా హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రియుడితో కలిసి పథకం వేసి కన్నతల్లిని రాడుతో తలపై బలంగా కొట్టి, అనంతరం గొంతు చున్నీతో బిగించి హత్య చేశారు. ఈ ఘటన మానవ సంబంధాల విలువ తగ్గిపోతున్నదని, సమాజంలో ప్రేమ వ్యవహారాల పేరుతో ఇలాంటి దారుణాలకు చోటు కలుగుతోందని బాధితుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పోలీసుల కథనం మేరకు, ప్రధాన నిందితురాలు యువతి గత ఎనిమిది నెలలుగా "శివ" అనే డీజేతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం కలిగి ఉంది. శివతో ప్రేమలో పడిన ఆమె ఇంట్లో ఈ వ్యవహారంపై తల్లికి అనుమానాలు వచ్చాయి. తల్లి తరచూ మందలించడంతో, శివ, అతని తమ్ముడు, యువతి ముగ్గురు కలిసి తల్లిని హత్య చేయాలని పథకం రచించారు. హత్యకు ముందు, చెల్లిని మాయ మాటలు చెప్పి ఇంటినుండి పంపించిన నిందితురాలు, తల్లి ఒంటరిగా ఉన్న సమయంలో శివను ఇంటికి రప్పించింది. మొదట శివ రాడుతో తలపై బలంగా కొట్టి హింసించాడు. తీవ్రంగా గాయపడిన తల్లి ఇంకా ప్రాణాలతో ఉందని గమనించిన యువతి, శివను మళ్లీ ఇంటికి రమ్మని చెప్పింది. రెండోసారి వచ్చిన శివ, యువతి సమక్షంలో ఆమె తల్లిని చున్నీతో గొంతు బిగించి చంపేశాడు. ఈ హత్యకు సంబంధించి బాధితురాలి చెల్లెలు ఇచ్చిన వాంగ్మూలం సంచలనంగా మారింది. "మా అక్క నన్ను బయటకు పంపి, మా అమ్మను చంపడానికి పథకం వేసింది. ఆ సమయంలో నన్ను పోలీసులకు ఫోన్ చేయనివ్వలేదు. అమ్మను చంపేసిన తర్వాత కూడా నన్ను బెదిరించింది," అని వెల్లడించింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ప్రేమ పేరుతో తల్లిని బలిగొట్టేంత క్రూరంగా మారిన యువతి ప్రవర్తనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కుటుంబ వ్యవస్థను కాపాడుకునే బాధ్యత ప్రతి వ్యక్తిపైనా ఉందని, ఇటువంటి ఘటనలు తల్లిదండ్రులతో సవినయ సంబంధాల విలువను గుర్తుచేస్తున్నాయి. మానవీయ విలువలు, శాంతియుత కుటుంబ సంబంధాలు క్షీణించిపోతున్న నేపథ్యంలో యువత అనుభవం లేని నిర్ణయాలు తీసుకోకుండా, మార్గదర్శనం కోసం పెద్దలను నమ్మాలని సామాజికవేత్తలు పిలుపు నిస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఫోటోల వివాదం



### 200 మంది నర్సులు ఆందోళన

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్):** గోదావరిఖని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో మంగళవారం ఫోటో వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. విధుల్లో ఉన్న నర్సింగ్ సిబ్బంది ఫోటోలు తీస్తూ, వాటిని తప్పుగా వివరిస్తున్నారంటూ ఓ కాంట్రాక్ట్ సూపర్వైజర్‌పై 200 మంది నర్సులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 14వ తేదీన చోటుచేసుకున్న సంఘటన నేపథ్యంలో నర్సులు ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాజును కలసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. విధుల్లో ఉండగానే ఫోటోలు తీస్తూ, తప్పుడు వ్యాఖ్యలతో ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ నర్సులు ఆరోపించారు. స్పందించిన ఆర్ఎంఓ రాజు ఇరు వర్గాలను పిలిపించి సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నించినప్పటికీ, ఘటన ఆసుపత్రిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా, తనపై వస్తున్న ఆరోపణలపై స్పందించిన కాంట్రాక్ట్ సూపర్వైజర్ మాత్రం కొంతమంది సిబ్బంది కేర్ టేకర్లతో పని చేయించుకుంటున్నారని, అందుకే ఫోటోలు తీసినట్లు వివరణ ఇచ్చారు. దీనిపై నర్సులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఒక వ్యక్తి వ్యవహారశైలి కోసం మొత్తంగా నర్సింగ్ సిబ్బందిని ఇబ్బందుల్లోకి నెట్టడం ఏంటి? అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవస్థాపక లోపాలను కూడా వెలుగులోకి తెచ్చింది. కొంతమంది ఉద్యోగులు తమ బాధ్యతలు విస్మరిస్తుండగా, మరికొందరు వారి పనులను మోస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, సూపర్వైజర్ వాస్తవంగా కాంట్రాక్టు సిబ్బందిని పర్యవేక్షిస్తున్నాడా? లేక ఇతర బాధ్యతలు తీసుకుంటూ చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడా? అనే ప్రశ్నలు కూడా బలంగా తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఫోటోలు తీసిన సంఘటన ఆసుపత్రి వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలన్నది నర్సింగ్ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.



Complaint letter

Dt: 14/6/25

To
The Medical Superintendent
GGH, Ramagundam

[Through proper channel]

Sub: Regarding Taj Supervisor issue

Respected Sir,

We Nursing officers would like to bring to your kind notice that the HICC meeting held on 11/6/2025. In the Meeting Dr. Anusha Mam said that In ANC & PNC Ward Bedmaking was done by Attenders. Nursing officers are not doing Bedmaking daily & they have Proof (Photo) given by Press Reporter, But the photo not given by press Reporter that photo taken by Taj Supervisor He is not [illegible] Please look in to the issue and take immediate Action on him, He is more [illegible] & irresponsible.

Thanking you Sir,

Forwarded to RMO

Your's faithfully
All Nursing officers
of GGH RDM


[illegible] 14/6/25 [illegible] 14/6/2025

# రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు : వాతావరణశాఖ



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు పడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో వర్షాలు పడుతాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగితాల్య, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు పడుతాయని వాతావరణ కేంద్రం చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్ల రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. కుమ్రంభీం జిల్లాలో వానలు దంచికొట్టాయి. అత్యధికంగా దహెగాంలో 6.9 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

# పాలు పలిగాయని పోలీసులకు ఫిర్యాదు




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కూకట్పల్లిలోని రత్నదీప్ సూపర్ మార్కెట్‌లో నాసిరకం పాలు విక్రయించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. హెరిటేజ్ బ్రాండ్ పాలను కొనుగోలు చేసిన వినియోగదారుడు ఈ. రాములు వాటిలో వాసన, రుచి భిన్నంగా ఉండటాన్ని గుర్తించి, దాన్ని తిరిగి మార్కెట్‌కి తీసుకెళ్లాడు. అయితే అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా స్పందించడంతో ఆయన ఆగ్రహానికి గురయ్యాడు. తద్వారా, పాలు నాసిరకంగా ఉన్నాయనే ఆరోపణలతో సూపర్ మార్కెట్ యజమాని, మేనేజర్‌పై రాములు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల దర్యాప్తులో భాగంగా మార్కెట్ యాజమాన్యం నుండి వివరణ కోరగా, సరైన సమాధానం లేకపోవడంతో కేసు నమోదు చేశారు. ఇలాంటి ఘటనలు వినియోగదారుల హక్కులను దెబ్బతీయడమే కాకుండా, ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే అవకాశముందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది.

# భక్తుల సౌకర్యం కోసం లడ్డూ కౌంటర్ల వద్ద సెల్ఫ్ సర్వీస్ కియాస్క్‌ల ఏర్పాటు



**తిరుపతి(ఆకాంక్ష న్యూస్) :** తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల సౌకర్యం కోసం లడ్డూ కౌంటర్ల వద్ద సెల్ఫ్ సర్వీస్ కియాస్క్‌ల ను ఏర్పాటు చేసింది. టచ్ స్క్రీన్ ఉండే ఆ మెషీన్ వద్ద.. ఒకవేళ అదనపు లడ్డూలు కావలంటే భక్తులు టోకెన్లు తీసుకోవచ్చు. యూపీఐ పేమెంట్ ద్వారా లడ్డూ టోకెన్లు జారీ చేస్తున్నది. దీంతో లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న వేర్వేరు లడ్డూ కౌంటర్ల వద్ద ఈ కొత్త తరహా కియాస్క్ మెషీన్లను ఏర్పాటు చేసినట్లు టీటీడీ పేర్కొన్నది. పేమెంట్ సక్సెస్ అయిన తర్వాత భక్తులకు రిసీట్ వస్తుందని, ఆ రిసీట్ ద్వారా అదనపు లడ్డూలను కౌంటర్ వద్ద తీసుకోవచ్చు అని, భారీ క్యూలైన్ల నుంచి ఉపశమనం పొందవచ్చు అని టీటీడీ తన ప్రకటనలో తెలిపింది. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు టీటీడీ డిజిటల్ సేవల్ని అందుబాటులోకి తీసుకు వస్తున్నది. చాలా సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తున్నది. భక్తుల సౌకర్యార్థం కొత్త తరహా టెక్నాలజీ కియాస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ పేర్కొన్నది. తిరుమలలోని ప్రతి టచ్ పాయింట్‌లో భక్తులను సంతృప్తిపరచాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు టీటీడీ చెప్పింది. దశలవారీగా అనేక చోట్ల కియాస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. తొలిసారి కియాస్క్‌లకు వాడే వారి కోసం, వృద్ధుల కోసం ప్రత్యేక స్టాఫ్‌ను నియమించారు. ఇలాంటి డిజిటల్ సేవల్ని మరింత విస్తరించాలని టీటీడీ భావిస్తున్నది. దీనిలో భాగంగా అకామిడేషన్, ప్రసాదం కౌంటర్ల వద్ద టచ్ స్క్రీన్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది...

# అక్రమ మద్యం తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు



**పాలకొల్లు, జూన్ 24 ఆకాంక్ష :** పాలకొల్లు పట్టణం లోని 11వ వార్డు శంభుని పేటకు చెందిన పులి రోషన్ శీతల్ అనే వ్యక్తి ఇంటిపై దాడి చేసి తనిఖీ చేయగా అక్రమ మద్యం తయారు చేయడానికి సిద్ధంగా ఉన్న 130 లీటర్ల ప్రమాదకరమైన రెక్టిఫైడ్ స్పిరిట్, మద్యం ఖాళీ సీసాలు, క్యాప్లు, క్యారమిల్, ఫ్లేవరింగ్ ఎసెన్స్ (కలర్స్) స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటి కమీషనర్ బి.శ్రీలత తెలిపారు. పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన ఈ దాడిలో సుమారు రూ.10 లక్షల విలులైన స్పిరిట్, కలర్స్, మిషనరీని స్వాధీనం చేసుకుని, పులి రోషన్ శీతల్ ను అరెస్టు చేసినట్టు డిప్యూటి కమీషనర్ బి.శ్రీలత వెల్లడించారు. రోషన్ శీతల్ వద్ద తయారు చేసిన అక్రమ మధ్యాన్ని కోనసీమ జిల్లా అమలాపురం కు చెందిన బొర్రా అప్పారావు, నురుకుర్తి శ్రీనివాసరావు, రుత్తల శ్రీనివాస్, పిల్లా శ్రీనివాస్ లను కూడా ఈకేసులో నేరుస్తులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా అసిస్టెంట్ కమీషనర్ శ్రీ ప్రభుకుమార్, ఎఈఎస్ లు అజయ్ సింగ్, ఆర్వి ప్రసాద్ రెడ్డి, సిఐలు కళ్యాణ చక్రవర్తి, మద్దాల శ్రీనివాసరావు, ఎస్ఐలు జి రఘు, మహేష్, రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు

# డీఎస్సీకి ముందు ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలి-ఎస్టీయూ



**చిలకలూరిపేట ,ఆకాంక్ష :** రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించినందున ఆగస్టు లోపు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల స్థానంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పక్షాన కోరుతున్నామని అన్నారు.స్థానిక చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టియు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కోటేశ్వరరావు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ మే నెలలో జరిగిన పదోన్నతులలో మే నెల కర వరకు ఆయన ఖాళీలలో సీనియర్ ఉపాధ్యాయులకు 13 కల్పించాలని కానీ డీఎస్సీ నియామకానికి ముందు ఆగస్టు వరకు ఉన్న వేకెన్సీ లన్నీ పద్దెనిమితుల కల్పించాలని కోరారు లేనిచో సీనియర్ ఉపాధ్యాయులు డీఎస్సీ వారి కంటే జూనియర్గా మారే ప్రమాదం ఉందని తెలిపారుఉపాధ్యాయ బదిలీల్లో ఖాళీలు లేక కొంతమంది సీనియర్ ఉపాధ్యాయులు క్లస్టర్ వేకెన్సీ లో కోరుకున్నారు కావున డీఎస్సీ నియామకాలకు ముందు సీనియర్ ఉపాధ్యాయులకు పాఠశాలలో స్థానం కల్పించి డీఎస్సీ ఉపాధ్యాయులను క్లస్టర్ వేకెన్సీ లో నియమించాల్సిందిగా తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా బదిలీ లేక ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు శాంక్షన్ పోస్ట్ లోనే చేరినందున జీతాలు ఎటువంటి ఆగటం కూడా లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఎస్ టి యు పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య ఎస్ టి యు పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి వి జయప్రకాష్ నాదెండ్ల మండల అధ్యక్షుడు మక్బూల్ బాషా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ఎడ్లపాడు మండల అధ్యక్షుడు జి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి చిలకలూరిపేట మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్వలి ఎస్టియు సీనియర్ నాయకులు చావల మల్లేశ్వరరావు జిల్లా మహిళా కన్వీనర్ ఎం శారద తదితరులు మే నెలలో నిర్వహించిన పదోన్నతులు బదిలీలు సజావుగా ఉపాధ్యాయులు కోరుకున్న విధంగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నిర్వహించడం పట్లహర్షం వ్యక్తం చేశారు

# జగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా 5కె రన్




**శేరిలింగంపల్లి, ఆకాంక్ష:** జగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతీ సంవత్సరం వేడుక గా చేసే కార్యక్రమంను ఆపరేషన్ సిందూర్, పహల్గాం దాడి మరియు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా వారికి సంఘీభావంగా మంగళ వారం రోజున బొటానికల్ గార్డెన్ నందు శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కే రన్ లో పాల్గొని నివాళులు అర్పించారు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ 5కె రన్ లో పాల్గొన్న మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, మానేపల్లి సాంబశివరావు, సరస్వతి,మాధవి,కృష్ణ గౌడ్, ఎ.శంకర్ గౌడ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన రాజు రజక.



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష :** మంగళవారం రోజున వైద్య ఆరోగ్య, సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రిదామోదర రాజనర్సింహ ను వారి నివాసం లోని ఆయన కార్యాలయంలో కలిసిన రాజు రజక పేద విద్యార్థిని హరిత ఆర్థిక విషయ పరిస్థితిని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టి కి తీసుకురాగా మంత్రి స్పందించి పేద విద్యార్థిని విద్యార్థుల కు విద్యాపరంగా కావలసిన సహాయ సహకారాలు పూర్తిగా ప్రభుత్వం తరపున అందిస్తామని సంగారెడ్డి జిల్లా కి చెందిన విద్యార్థిని హరిత కు హామీ ఇచ్చారు. విద్యారంగంలోబాలికలు ర్యాంకు లలో ముందంజ లో ఉండేలా పట్టుదలతో చదవాలని ఆయన తెలిపారు. ప్రతిభా పాటవాలు ఉన్నా పేద విద్యార్థిని విద్యార్థుల కు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా రవికుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, ఆకాంక్ష :** మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ జన్మ దిన వేడుకలు మియాపూర్ లో ప్రారంభమై అనంతరం జిన్నారం మండలం లోని పలుగు పోచమ్మ దేవాలయం ను సందర్శించి అమ్మ వారి ఆశీస్సులను పొందినారు.ఈ కార్యక్రమం మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నవీన్ నేత, అశోక్ గౌడ్, రాంబాబు, బాలు మహేందర్, రాజి రెడ్డి, శ్రీకాంత్,ప్రవీణ్, హరి, సతీష్, శ్రీను, వంశీ, వరుణ్, విజయ్ భాస్కర్, సత్య రాజ్, నర్సింహ, సురేష్, ఓంకార్, విజయ్, ప్రశాంత్, హీరా వరణ్, రాకేష్, శేఖర్, ఆంజనేయులు,పృధ్వి, చందు, సతీష్, రాఘవేంద్ర, నరేందర్, ఉదయ్ తదితరుల సమక్షంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. రవికుమార్ ను శాలువా తో సత్కరించి కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించి దోర్నాల రవి కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, ఆకాంక్ష :** రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లు కట్టుదిట్టంగా వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.ఈ నెల 25 వ తేదీ బుధవారం నగరంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పాల్గొంటున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే రామ్ జి లతో కలసి విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. తొలుత విశ్వవిద్యాలయంలో రాష్ట్ర గవర్నర్ ప్రారంభించనున్న ఫుడ్ కోర్ట్ వద్ద జరుగుతున్న టెంటు, శిలాఫలకం ఏర్పాట్లను, వారు పరిశీలించి, వర్షం పడే సూచన ఉన్నందున పెద్ద సైజు టెంటును ఏర్పాటు చేయాలని, వెంటనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం వైయస్సార్ పరిపాలన భవనంలో ఉప కులపతి చాంబరు, దానికి ఎదురుగా ఉన్న సెనేట్ హాలును వారు పరిశీలించారు.తదుపరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాక్ భవనం వద్ద గ్రీన్ రూమ్ ఏర్పాట్లు, అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో వేదిక, వీఐపీ, అతిథులు, ప్రముఖులు మీడియా తదితరుల సీటింగ్ ఏర్పాట్లను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర మానవ వనరులు ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ప్రయాణించు మార్గంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, వారి వాహన శ్రేణి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు.తొలుత రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయంలోని ఫుడ్ కోర్టును ప్రారంభించాక బ్యాటరీ కారులో వైయస్సార్ పరిపాలన భవనానికి చేరుకొని అక్కడ పోలీసు గౌరవ వందనం స్వీకరించాక ఉపకులపతి చాంబర్లో కార్యనిర్వాహక మండలి సభ్యులతో సమావేశం అవుతారన్నారు.అనంతరం అక్కడినుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాక్ వద్దకు చేరుకొని అక్కడ గ్రీన్ రూమ్లో కొంతసేపు ఉన్న తర్వాత పోలీసు బ్యాండ్ మేళం తో అల్లూరి సీతారామరాజు ఆడిటోరియం చేరుకొని స్నాతకోత్సవంలో పాల్గొంటారన్నారు. ఆడిటోరియంలో ఒక పద్ధతి ప్రకారం డిగ్రీల ప్రధానోత్సవం జరగాలని సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వెంట శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, అదనపు ఎస్పీలు వివి నాయుడు, సత్యనారాయణ, విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య ఉష, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, డిపిఓ జే అరుణ, మున్సిపల్ కమిషనర్ కే బాపిరాజు, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, ఆర్టీవో మురళీధర్, జిల్లా అగ్నిమాపక అధికారి యేసు రత్నం, పర్యాటక అధికారి రామ లక్ష్మణ్, డిఎస్డివో ఝాన్సీ లక్ష్మి, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ రాయన్న, ఎన్ఐసి అధికారి ఫణీంద్ర, తహసిల్దార్ మధుసూదన్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చుదిద్దుతాం

- రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్
- పైలట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ జిల్లా ఎంపిక
- క్లస్టర్ విధానం అమలుకు జిల్లాలో శ్రీకారం
- అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతా దినోత్సవం రోజున ప్రారంభోత్సవం
- ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా వినూత్న విధానం



**విజయవాడ, ఆకాంక్ష :** రాష్ట్రాన్ని డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా రెండు క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ అన్నారు. డంపింగ్ యార్డ్ రహిత జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాను తీర్చిదిద్దే లక్ష్యంగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కొలికపూడి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్లతో నగరంలోని కలెక్టరేట్లో మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ (వేస్ట్ మేనేజ్మెంట్)లో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోనే తొలి జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాను డంపింగ్ యార్డ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో క్లస్టర్ విధానం అమలుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో రెండు క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ మినహా జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, కొండపల్లి పట్టణ స్థానిక సంస్థలతో పాటు ఐదు వేలకు పైబడి ఉన్న దాదాపు 75 ప్రధాన గ్రామపంచాయతీలను గుర్తించి రెండు క్లస్టర్లుగా విభజించి ఏ రోజుకారోజుకే వ్యర్థాల ప్రాసెస్ అయ్యే విధంగా మోడల్ రూపొందించామన్నారు. జగ్గయ్యపేట, నందిగామ, కొండపల్లి నగర పంచాయితీలు వాటి పరిధిలోకి వచ్చే గ్రామాలు, తిరువూరు, మైలవరంతో పాటు పక్కనున్న నూజివీడుకూడా కవరయ్యేలా క్లస్టర్లను రూపొందించడం జరిగిందన్నారు. అక్టోబర్ 2వ తేదీ స్వచ్ఛతా దినోత్సవం రోజున తొలి క్లస్టర్ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రాన్ని, అందులో భాగంగా జిల్లాను డంపింగ్యార్డ్ రహిత జిల్లాగా చేయాలనే గట్టి పట్టుదలతో ఉన్నామన్నారు. ఇందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ అన్నారు.సమావేశంలో జగ్గయ్యపేట మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ డీటీవీ కృష్ణారావు, తిరువూరు ఛైర్పర్సన్ కె.నిర్మల, కమిషనర్ కె.మనోజ్, కొండపల్లి ఛైర్పర్సన్ సీహెచ్ చిట్టిబాబు, కమిషనర్ రమ్యకీర్తన, నందిగామ ఛైర్పర్సన్ మహాలక్ష్మి, కమిషనర్ నూకరాజు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళలపై సావనీర్ డిజైన్ పోటీలు

**లేపాక్షి చైర్మన్ డా. పి.హరిప్రసాద్.**

**విజయవాడ, ఆకాంక్ష :** చేనేత హస్త కళాకారులు, కార్మికులు, డిజైన్స్, చేతిపనుల పట్ల మక్కువ కలిగి సృజనాత్మక అభిరుచి కలిగిన ఔత్సాహికుల నుండి హస్తకళల పై సావనీర్ డిజైన్ పోటీలలో పాల్గొనేందుకు దరకాస్తులు కోరుతూ అవకాశం కల్పిస్తున్నట్లు ఆంధ్రప్రదశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సాంప్రదాయ హ్యాండీక్రాఫ్ట్లు, హ్యాండ్లూమ్స్లలో కొత్త సావనీర్ డిజైన్లను సృష్టించేందుకు జాతీయ డిజైన్ సంస్థ రాష్ట్ర స్థాయి డిజైన్ పోటీలను నిర్వహించన్నట్లు ఆయన తెలిపారు. 8 సంవత్సరాల వయస్సు పైబడి రాష్ట్రానికి చెందిన కళాకారులు, వీవర్స్, డిజైనర్లు, విద్యార్థులు ప్రజలు పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. హస్తకళలపై సామర్థ్యాన్ని పెంచడం, సాంప్రదాయ కళాకృతులు, ఆధునిక డిజైన్లను కలిపిన కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. హ్యాండీక్రాఫ్ట్సకు సంబంధించి ఎన్టిఆర్ జిల్లాకు చెందిన కొండపల్లి బొమ్మలు, అనకాపల్లి జిల్లాకు చెందిన ఎటికొప్పాకబొమ్మలు, తిరుపతి జిల్లాకు చెందిన చెక్కతో చెక్కవేతనం, కృష్ణా జిల్లాకు చెందిన కళంకారి బ్లాక్ ప్రింట్స్, శ్రీసత్య సాయిజిల్లాకు చెందిన చర్మపప్పేట్రీ అంశాలపై ధర్మవరం సిల్క్స్, ఉప్పాడ సిల్క్స్, వైస్ట్ కోట్స్, మంగళగిరి, బందర్, రాజమహేంద్రవరం, కృష్ణ, తూర్పు గోదావరి జిల్లాల హ్యాండ్లూమ్స్లపై పోటీలను నిర్వమిస్తున్నట్లు తెలిపారు. హ్యాండీక్రాఫ్ట్స ఆంధ్రప్రదేశ్ సావనీర్లలో న్యూమాటిక్, ఆటోమేషన్, కొత్త డిజైన్లను హ్యాండ్లూమ్స్లో పాల్స్, స్కార్ఫ్లు, టైస్, వైస్ట్ కోట్స్ వంటి ఉపయుక్త వస్తువులను పరిచడం చేయాలన్నదే పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు. పోటీలలో వివిధ విభాగాలకు చెందిన ముగ్గురు ఉత్తమ విజేతలకు నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, హ్యాండీక్రాఫ్ట్స, హ్యాండ్లూమ్స్లలో ఒక్కొక్క విభాగంలో ఐదుగురు మొత్తంగా పదిమందికి మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 15 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 10 వేల రూపాయలను పారితోషకంగా అందించడం జరుగుతుందన్నారు. జూలై 16వ తేదీ లోగా కొత్తగా సృష్టించిన సావనీర్ సమూనాలను రాష్ట్రంలోని సమీప లేపాక్షి, ఆప్కో షోరూమ్లలో సమర్పించాలన్నారు. పోటీల ప్రక్రియను లేపాక్షి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్



ఎం విశ్వ పర్యవేక్షిస్తారన్నారు.ఇతర వివరాలకు లేపాక్షి వెబ్ సైట్ https://lepakshihandicrafts.gov.in ఆప్కో వెబ్ సైట్ https://www.apcofabrics.com ను సందర్శించవచ్చునని లేపాక్షి చైర్మన్, పసుపులేటి హరిప్రసాద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి

**పులివెందుల జూన్ 24 (ఆకాంక్ష ):** ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్ర నాయక్ అన్నారు. పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం వెలిగండ్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఖర్చులు తగ్గించి అన్నదాతలకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. లింగాల మండలానికి ఒక డ్రోన్ పరికరం అందించామని దీని ద్వారా మందులు పిచికారి చేసుకుంటే సమయం ఆదా అవుతుందని అలాగే చీడపీడల నివారణ కూడా తగ్గుతుందన్నారు. జాతీయ ఆహార భద్రతా పథకం కింద పప్పు దినుసులు పంటలైన కంది మినుము పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వము మినీ కిట్స్ ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏడిఏ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల సమాచారం కోసం SACHET యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

- ప్రజల్ని భాగస్వామ్యం చేయడం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తో సమావేశం అయిన కేంద్ర బృందం
- ఎస్ డి ఎమ్ ఎ సంయుక్త సలహాదారు నావెల్ ప్రకాష్..



(ఆకాంక్ష - రాజమహేంద్రవరం) విపత్తుల సమయంలో ఎటువంటి ప్రాణ , ఆస్తి నష్టం వాటిల్లకుండా కేంద్ర, రాష్ట్ర స్థాయిలో తీసుకున్న నిర్ణయాలపై జిల్లా స్థాయిలో అమలు చేస్తున్న తీరు, వాటికి సంబంధించి విధాన పరమైన అంశాలపై మరింతగా చర్చించే ప్రయత్నం లో భాగంగా జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నట్లు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ సంయుక్త సలహాదారు నావెల్ ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యూ ఢిల్లీ నుండి వొచ్చిన ముగ్గురు సభ్యుల జాతీయ విపత్తుల నిర్వహణ బృందం జిల్లా విపత్తుల నిర్వహణ సంస్థ పనితీరు, నూతనంగా ప్రతిపాదించిన ఏస్ డి ఎమ్ ఎ 2025 నమూనా ప్రతిపాదనలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నావెల్ ప్రకాష్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ వ్యవస్థ యొక్క కార్యకలాపాలపై చర్చించేందుకు, గతంలో వాటిని సమర్ధవంతంగా చేపట్టడంలో ఎదుర్కొన్న లోపాలను సమీక్షించి భవిష్యత్తులో వాటిని పునరావడం కాకుండా చేపట్టేందుకు తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళిక పై చర్చించేందుకు సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో గౌరవ ప్రజాప్రతినిధులు జిల్లా పరిషత్ చైర్మన్ హాజరు కావడం హర్షణీయం అన్నారు. ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2005 లో రూపొందించిన మార్గదర్శకాల్లో కొన్ని మార్పులు సూచిస్తూ చేసి 2025 నమూనా ప్రతిపాదనలు సిద్ధం చేసి, వాటిని క్షేత్ర స్థాయిలో చర్చించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దేశ ప్రధాని విపత్తుల సమయంలో ఎటువంటి ప్రాణ ఆస్తి ఉండకుండా, ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను ఆకళింపు చేయడం, ఆమేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఆమేరకు ఇప్పుడు ప్రతిపాదించిన అంశాలకి తగిన ప్రాధాన్యత ఇవ్వడం, వాటిలో మీ మీ ప్రాంతాల్లో అమలుకు అనువైన వాటిని మాత్రమే సమర్ధవంతంగా ముందుకు తీసుకుని వెళ్ళాల్సి ఉంటుందన్నారు. 15 వ ఆర్ధిక సంఘం నిధులు, అదే సమయంలో పారిశ్రామిక రంగంలో ఆదాయాలలో రూ.200 కోట్ల లాభాల్లో రెండు శాతం, రూ.500 కోట్ల లాభాల్లో 5 శాతం మేర సి ఎస్ ఆర్ ఫండ్ ఏర్పాటు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఇందుకు ఆయా సంస్థలకు తగిన సమాచారం ఇవ్వాలని, వారిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ పనితీరు, ప్రతిపాదనలు ఫలవంతం అయ్యే క్రమంలో జిల్లా స్థాయిలో అమలు చేయడం ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన వెల్లడించారు. 2025 ఎన్ డి ఎమ్ ఎస్ ముసాయిదా ప్రతిపాదనలో పేర్కొన్న అంశాలపై పీపీటీ ద్వారా సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ముఖ్యంగా విపత్తుల నిర్వహణ విషయంలో ప్రజలను స్వచ్ఛందంగా భాగస్వామ్యం చేయాలని, అందుకోసం అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కింద విపత్తుల సమాచారం కోసం "%ూూజఎజు% " యాప్ డౌన్లోడ్ చేసుకోవాలనీ, అందులో వొచ్చే హెచ్చరికలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా పరిధిలో 15 లక్షల మంది మొబైల్ కనెక్ట్ కనెక్టివిటీ ఉండగా కేవలం 526 మంది మాత్రమే "సాచేట్ యాప్" డౌన్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానంలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించవలసిందిగా కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు మాట్లాడుతూ , విపత్తుల సమయంలో శాఖల వారీగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన విపత్తుల హెచ్చరికల పనితీరు వలన అందరి సెల్ ఫోన్లకు సందేశాలు రావడం జరుగుతోందని పేర్కొన్నారు. వివిధ శాఖలు చేపడుతున్న చర్యల వలన ఆస్తి నష్టం మానవ ప్రాణాల నష్టం పశువుల నష్టం జరగకుండా నివారించడం సాధ్యం అవుతోందన్నారు. అయితే వరదలు సంభవించే సమయంలో సారవంతమైన భూములు ముంపుకు గురై గోదావరి పరివాహక ప్రాంతంలోకి మారడం జరుగుతోందన్నారు. వీటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సారవంతమైన భూములు వృధాగా మారకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారీగా వ్యక్తిగత చర్యలు తీసుకోవడం కన్నా సంయుక్త కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయడం ద్వారా ఇటువంటి విపత్తులను అధిగమించడం సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి డి డి ఎమ్ ఎ సమావేశం నిర్వహిస్తునట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసే సూచనలు, హెచ్చరికలు ఎప్పటి కప్పుడు గ్రామ, క్షేత్ర స్థాయి అధికారులతో , సిబ్బంది తో కూడి తప్పనిసరిగా అవగాహన కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత జిల్లాలలో జిల్లా విపత్తుల నిర్వహణ సంస్థ లలో మౌలిక సదుపాయాలు కల్పనపై తగిన నిధులను విడుదల చేయాల్సి ఉంటుందని సూచించారు. పిడుగులు పడేది సందర్భంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు అదే సమయంలో బహిరంగ ప్రదేశాలలో చెట్లు కింద ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని పశువుల మరణాలు ప్రాణ నష్టాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. గోదావరి నది గర్భంలో ఉన్న ముల్లకల్లంక గ్రామానికి వంతెన నిర్మాణం మధ్యలో నిలిచి ఉన్న విషయాన్ని అధికారులు కమిటీ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర బృంద సభ్యులు అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్ అభినవ్ వాల్యా, డిఆర్వో టి. సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి . భాస్కర్ రెడ్డి, రాష్ట్ర డిజాస్టర్మెంట్ డిఎస్పి సిహెచ్ పీటర్ , రెవెన్యూ వ్యవసాయ , డిఆర్డిఏ, జల వనరులు, అగ్నిమాపక, పోలీసు, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.







# పి4కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**విజన్ 2047 పై నియోజకవర్గస్థాయి సమావేశాలు వారం రోజుల్లో పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి.**



( ఆకాంక్ష - రాజమహేంద్రవరం) విజన్ 2047 నియోజకవర్గ స్థాయి సమావేశాలను వారం రోజుల లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధికారులను ఆదేశించారు మంగళవారం సాయంత్రం మిషన్ 2047, పి4 లపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ.... పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శల ఎంపికపై దృష్టి పెట్టాలని సూచించారు. మార్గదర్శి, బంగారు కుటుంబాల జాబితాను రూపొందించాలన్నారు. సేవాభావం కల మార్గదర్శులను గుర్తించాలని, ప్రభుత్వం ఉన్నత ఆశయంతో రూపకల్పన చేసిన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. విజన్ 2047 పై ప్రతి నియోజక వర్గంలోనూ సమావేశాలు నిర్వహించాలని, ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక రివ్యూ ఫార్మేట్ రూపొందించుకోవాలని, ఆ మేరకు తగిన లక్ష్యాలు నిర్దేశించుకుని సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 15న డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభం జీవో 57 ప్రకారం ప్రభుత్వం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను నోటిఫై చేసిందని, ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు జడ్పీ భవనం లో (పాత గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం) కొవ్వూరు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం, లాలాచెరువు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వీటిని ఆగస్టు 15న ప్రారంభించనున్నామని కలెక్టర్ తెలిపారు. జీవో 58 ప్రకారం.. డివిజనల్ పంచాయతీ అధికారి (డి ఎల్ పి ఓ) విధులు, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ విధుల పర్యవేక్షణ, గ్రామీణ నీటి సరఫరా శాఖ విధులు, గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షణ విధులు మొదలైన వాటిని డివిజనల్ అభివృద్ధి అధికారులు నిర్వహించనున్నారని చెప్పారు. భవిష్యత్తులో అన్ని సంక్షేమ శాఖల పర్యవేక్షణ బాధ్యతలను డి డి వో లకు అప్పగించనున్నారని తెలియ జేశారు. ఇప్పటికే డిఎల్పివోలు లేని డివిజన్లకు డి డి ఓ లని ఇన్చార్జి డిఎల్పిఓగా నియమిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఐదు డిఎల్పిఓ పోస్టుల్లో కూడా డిడిఓ లను ఇన్చార్జిలుగా నియమించారనీ తెలిపారు. జీవో 57 ప్రకారం అసిస్టెంట్ డైరెక్టర్, డ్వామా క్లస్టర్ ఆఫీసును డిడివో ఆఫీస్ లో విలీనం చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డివిజనల్ అభివృద్ధి అధికారులు (డిడివోలు) ఏ . స్లీవా రెడ్డి, పి .వీణ దేవి, ముఖ్య ప్రణాళిక అధికారి జేడి ఎల్. అప్పలకొండ, గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షక ఇంజనీర్ బి ఎస్ గిరి, పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్ బాలకృష్ణ, డి ఐ పి ఆర్ ఓ కే . లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాద లో గాయపడ్డ విలేకరి ని పరామర్శించిన రావులపాలెం టౌన్ సీఐ శేఖర బాబు

**ఆర్థిక సహాయం అందజేసిన సీఐ శేఖరబాబు..**



(ఆకాంక్ష ప్రతినిధి- రావులపాలెం) విధి నిర్వహణలో పోలీసులు కఠినంగా ఉండటమే కాదు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో కూడా ముందుంటారని పోలీసులు నిరూపించారు. అందులో భాగంగానే రావులపాలెం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు రోడ్డు ప్రమాదంలో పాత్రికేయుడు తీవ్రంగా గాయపడి నడవలేని స్థితిలో ఉన్న ఆకుల లోవరాజు మూడు ఆపరేషన్లు జరగటంతో మానసిక ధైర్యంతో పాటు, నీ వెంట మేమున్న అంటూ శేఖర్ బాబు ఆర్థిక సహాయం అందించారు. ఆయనతోపాటు కొంతమంది స్థానిక పాత్రికేయులు లోవరాజు ను కలిసి సంఘీభావం తెలిపారు.

# కాశీ అన్నపూర్ణ సేవాసమితి విద్యార్థులకు ఆధ్వర్యంలో సన్మానం

**10 వ తరగతిలో ఉత్తమ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు సన్మానం..**



(ఆకాంక్ష ప్రతినిధి- రావులపాలెం) రావులపాలెం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 2025 సంవత్సరం టెన్త్ పరీక్షా ఫలితాలలో రావులపాలెం మండల స్థాయిలో మొదటి, రెండవ, మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను, వారి తల్లితండ్రులను సన్మానించి శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ ద్వారా నగదు, మెమెంటోలు అందజేశారు. మండల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన వాసంశెట్టి టింపు సాయి ఇంద్రశ్రీ కి సంస్థ సభ్యుడు నందం రాజారమేష్ 10,000 రూపాయల చెక్కును, మెమెంటోను అందజేశారు. రెండవ ర్యాంకు సాధించిన కోలపల్లి యశస్విని నాగశ్రీ కి సంస్థ సభ్యురాలు కొండల పార్వతి 5,000 రూపాయల చెక్కును మెమెంటోను అందజేశారు. మూడవ ర్యాంకు సాధించిన అత్తిలి పూజిత కి సంస్థ సభ్యురాలు కొవ్వూరి ప్రశాంతి 5,000 రూపాయల చెక్కును, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్ చైర్మన్లు కోట సోమేశ్వరరావు, నందం సత్యనారాయణ పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ శంఖుస్థాపన.



మండపేట(ఆకాంక్ష ) మండపేట పట్టణం లో పారిశ్రామిక ప్రగతి కి అదనపు విద్యుత్ సబ్ స్టేషన్ దోహదపడుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మెన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట వాటర్ వర్క్స్ లో నూతనం గా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు లో వోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నియోజకవర్గం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వారమన్నారు. ఇప్పుడు విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. నూతనంగా నిర్మించనున్న సబ్ స్టేషన్ వల్ల ప్రజలకు లో వోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందుతుందని తెలిపారు. వైసీపీ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ ఎస్ రాజబాబు, వైస్ చైర్మన్లు వేగుళ్ళ నారాయణరావు, పిల్లి గణేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, కౌన్సిలర్లు మెండు బాపిరాజు, నీలం దుర్గమ్మ, మొండి భవాని, డీఈ వై విజయానంద్, ఈఈ కే రత్నాలరావు, మండపేట రామచంద్రపురం డీఈఈలు మురళి మోహన్, శ్రీధర్, ఏఈ ముని, కన్స్ట్రక్షన్ డీఈ, జేఈ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, లంకలపల్లి రాంబాబు, వాదా ప్రసాదరావు, మెడింటి సూర్య ప్రకాశరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత దేశ రక్షణకు పాటుపడాలి

**లాజిస్టిక్ విభాగంలో ఫ్లయింగ్ ఆఫీసర్ జయంత్ దొర**




(ఆకాంక్ష రాజమహేంద్రవరం) సామర్థ్యం, నైపుణ్యం ఉన్న నేటి యువత దేశ రక్షణ శాఖలో చేరి దేశ సేవ చేయాలని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లాజిస్టిక్ విభాగంలో ఫ్లయింగ్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందిన నగర యువకుడు కోటం శెట్టి జయంత్ దొర అన్నారు. ఇండియన్ ఎయిర్ఫోర్స్ లాజిస్టిక్ విభాగంలో ఫ్లయింగ్ ఆఫీసర్గా ఉద్యోగం పొందిన సందర్భంగా హాలో సందర్భంగా తన స్వగృహంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జయంత్ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచి డిఫెన్స్ సర్వీస్ లో చేరాలని ఆకాంక్ష ఉండేదన్నారు. తన తండ్రి శ్రీనివాస దొర మిత్రుడు, రిటైర్డ్ కల్నల్ బొమ్మన సత్యనారాయణ సహకారంతో కోరుకొండ సైనిక్ స్కూల్లో తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివినట్లు తెలిపారు. అనంతరం ఎన్డీఏ పరీక్ష రాసి మూడు సంవత్సరాల పాటు శిక్షణ తీసుకున్నానని, మరో సంవత్సరం సికింద్రాబాద్లోని ఎయిర్ ఫోర్సులో శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు. నేటి యువత ఇంజనీరింగ్, మెడికల్ అంటూ ఆసక్తి చూపిస్తున్నారని, కానీ దేశ సేవతో కూడిన రక్షణ శాఖలో చేరాలని అన్నారు. సత్య నారాయణ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచి పిల్లలకు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కెరీర్ పట్ల ప్రోత్సాహం, ఆకారం అందించినట్లయితే యువత దేశ సేవలో ఉండవచ్చునన్నారు. జయంత్ కున్న ఆసక్తిని తాను ప్రోత్సహించాన ని ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమావేశంలో తండ్రి శ్రీనివాస దొర, కుటుంబ సభ్యులు, అర్జురపు వాసు, జక్కంపూడి అర్జును తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ. రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం...



**ఆకాంక్ష :** వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు, అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయా శాఖమంత్రి వర్యులు గౌ. శ్రీమతి కొండా సురేఖ మోరళీధర్ రావు గార్ల అదేశాల మేరకు 22వ డివిజన్ లోని పోచం మైదాన్ ఫకీర్ వాడ లో , ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు భూమి పూజా మరియు లైవ్ జియో టాకింగ్ తో కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ " బస్వరాజ్ కుమారస్వామి గారి ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీసర్ స్రవంతి మేడం మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్ జన్ను సుధాకర్ మరియు డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారులి

# శాయంపేట మండలంలో లో రైతు భరోసా సంబురాలు,



**ఆకాంక్ష :** కాంగ్రెస్ నాయకులు,రైతులు మండల కేంద్రంలో రైతు భరోసా నిధులు 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు గాను బాణాసంచా కాల్చి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చిత్రపటాలకు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఏడాది న్నర కాలంలోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చుపెట్టిన ప్రజా ప్రభుత్వం. రాష్ట్ర వ్యాప్తంగా9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల ఎం ఆర్ ఓ, కన్వాల సత్యనారాయణ, ఎం పి డి ఓ, పని చంద్ర, ఏ ఓ గంగ జమున,మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఉరుములు, మెరుపులతో అల్లకల్లోలం.. నేడు, రేపు జర భద్రం!



**హైదరాబాద్, జూన్ 25:** పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరంలో సగటు సముద్ర మట్టానికి 5.8 నుండి 7.6 కి.మీ మధ్య ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దక్షిణ జార?ండ్, పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 3.1, 7.6 కి.మీ మధ్య మరొక ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో తెలంగాణ లో పశ్చిమ, నైరుతి దిక్కు నుంచి గాలులు వీయనున్నాయి. ఈ రోజు, రేపు, తెలంగాణ లోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణ లోని ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురంమన్యం జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం చంద్రబాబుతోనే సాధ్యం




**పులివెందుల జూన్ 24 (ఆకాంక్ష ):** స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని వేంపల్లె పట్టణానికి చెందిన గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలసి గిరిజన సంక్షేమంపై ఆయనతో చర్చించారు. రాష్ట్రంలోని గిరిజన సమస్యలపైన , గిరిజన పాఠశాలల పైన విజిట్ చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్లందరూ కలిసి నారా లోకేష్ తొ చర్చించారు. గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లుగా ఎంపిక చేసి 6 నెలలు అవుతున్నా దీనికి సంబంధించి జీవో విడుదల కాలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జీవో విడుదల చేస్తే గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లుగా ప్రమాణ స్వీకారం చేసి రాష్ట్రంలోని గిరిజన సంక్షేమం కోసం పాటు పెడతామని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లు తెలిపారు.

# మత్తు పదార్ధాల జోలికి వెళ్లకండి జీవితాలను నాశనం చేసుకోకండి



**ఆకాంక్ష :** పరకాల రూరల్ సీఐ శ్రీ రంజిత్ రావు గారు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరుగొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు మత్తు పదార్థాల అరికట్టడం పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పరకాల రూరల్ సీఐ శ్రీ రంజిత్ రావు గారు, మండల విద్యా శాఖ అధికారి గారు, ఎస్సై శ్రీ అశోక్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల రూరల్ సీఐ శ్రీ రంజిత్ రావు గారు మాట్లాడుతూ. మత్తు పదార్థాల వాడకం వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరూ కలిసికట్టు గా నిర్మూలిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దామెర ఎస్సై అశోక్ గారు విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిల్స్, పెన్సిల్స్ ను అందించడం శుభ పరిణామం అన్నారు. అభినందించదగ్గ విషయం అన్నారు. ఎం ఈ వో శ్రీ లకావత్ రాజేష్ కుమార్ గారు మాట్లాడుతూ. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి పాఠశాల లో ప్రహరీ క్లబ్ పేరిట ఇద్దరు విద్యార్థులతో కమిటీ లు ఏర్పాటు చేశామని, విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారని అన్నారు. ఎస్సై శ్రీ కొంక అశోక్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి తాము ఉద్యోగులము అయ్యామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు సరైన క్రమశిక్షణ తో చదివి మంచి పేరు ప్రతిష్ట లు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏదైనా చేయాలనే సంకల్పం తో రూ.25 వేలు విలువ చేసే స్కూల్ బ్యాగ్ లు, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిల్స్, పెన్సిల్స్, లను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందించానని అన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు త్వరలోనే వారి అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు నోట్ బుక్స్ పెన్నులు వాటర్ బాటిల్స్ పెన్సిల్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ సత్యనారాయణ గారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రమ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను ఘనంగా



**తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 6000 చొప్పున నిధులు జమ చేసి రైతుల కళ్ళల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆనందం నింపిందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద రాష్ట్రంలో కోటి 49 లక్షల ఎకరాలకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేసిందని, నేడు ప్రజా ప్రభుత్వం 18 నెలలలోనే 21 వేల కోట్ల రూపాయలను రైతు సంక్షేమం కోసం ఖర్చు చేసిందని తెలిపారు. నాటి వైయస్సార్ నుండి నేటి రేవంత్ రెడ్డి వరకు ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సోధా రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ కౌన్సిలర్ లు పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, మాజీ ఎంపీపీ స్వర్ణలత, చందుపట్ల రాఘవరెడ్డి, దార్న వేణుగోపాల్, నల్లెల అనిల్, పసుల రమేష్, బండి సదానందం, మంద నాగరాజు, దుబాసి వెంకటస్వామి, బొచ్చు శ్రీధర్, పోరండ్ల వేణు, లక్కం వసంత, నలుబోల కృష్ణయ్య, రవి, మచ్చ సుమన్,గడ్డం శివ,బొచ్చు జెమిని, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలలో రేవంత్ రెడ్డి ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్

**ఆకాంక్ష :** దామెర మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా సంబరాలలో మరియు రైతులతో గౌ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి రైతులతో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ లో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం రైతులు, అధికారులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....రాష్ట్ర చరిత్రలో తొలిసారి కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి, రాష్ట్ర రైతులకు పెద్ద ఊరటను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రజాప్రభుత్వానిదే అన్నారు. దేశ చరిత్రలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.రైతుభరోసా పథకాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎలాంటి పరిమితులు, షరతులు విధించకుండా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించింది అని అన్నారు.ఎకరాకు ?12,000 రైతు భరోసా 1.49 కోట్ల ఎకరాలకు నిధుల విడుదల చేయడంతో రైతుల కళ్ళలో ఆనంధోత్సాహం కలుగుతుంది అని,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ 500 బోనస్



ఇచ్చామని,రైతులకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సబ్సిడీ గ్యాస్ %ు% సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.జూన్ 16 నుండి 24 వరకు 9 రోజుల్లోరాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల వద్ద విజయోత్సవ సభలు నిర్వహించబడుతున్నాయి అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీ పడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక.. లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి కీలక సూచన

**తెలంగాణ :** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. లబ్ధిదారులు ఉచితంగా అందిస్తున్న 40 టన్నుల ఇసుకను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 3 లక్షలకు పైగా ఇళ్లు మంజూరు కాగా, 1.03 లక్షలు గ్రౌండింగ్ అయ్యాయని చెప్పారు. కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపరచుకోవాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉచితంగా అందిస్తున్న 40 టన్నుల ఇసుకను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. గ్రామ సెక్రటరీ ఆమోదంతో ఎమ్మార్వో ఆఫీసు నుంచి టోకెన్లు తీసుకొని సమీప వాగుల నుంచి ఇసుకను తెచ్చుకోవాలన్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పలుచోట్ల మొండి గోడలతో నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేయడానికి గుత్తేదారులు ముందుకు రాకపోతే, లబ్ధిదారులే స్వయంగా నిర్మాణాలు పూర్తి చేసుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జీహెచ్ఎంసీ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల అధికారులు రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు. ఈ జిల్లాల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 3 లక్షలకు పైగా



ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. వీటిలో 2.37 లక్షల ఇళ్లకు మంజూరు పత్రాలు అందించగా, 1.03 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని, నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు. ఈ నెల 23వ తేదీ వరకు జీహెచ్ఎంసీ మినహా మిగిలిన 95 నియోజకవర్గాలకు గాను 88 స్థానాల్లో లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని మంత్రి తెలిపారు. సూర్యాపేట, పెద్దపల్లి, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్, జిల్లాల పనితీరు మెరుగుపడాలని, లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలందరికీ సొంత ఇల్లు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.

# తెలంగాణ వెదర్ అప్డేట్స్.. నేడు ఈ జిల్లాల్లో భారీ వర్షాలు, ఎల్లో అలర్ట్ జారీ



**ఆకాంక్ష :** పశ్చిమ మధ్య, సరిహద్దు వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు పలు జిల్లాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణ ప్రజలకు చల్లని కబురు. రాష్ట్రంలో వర్షాలు మొదలయ్యాయి. రానున్న నాలుగు రోజులు కూడా రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది. పశ్చిమ మధ్య, సరిహద్దు వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కామారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గురువారం (జూన్ 26) ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయన్నారు. అన్ని జిల్లాల్లోనూ గంటకు 30-40 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వర్షం కురిసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని సూచించారు. మంగళవారం (జూన్ 24) పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, కాజీపేట ప్రాంతాలతో పాటు కరీంనగర్‌లోనూ వర్షం పడింది. వరంగల్ రూరల్ ప్రాంతాలైన పరకాల, నర్సంపేటతో పాటు భయ్యారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కూడా చిరుజల్లులు కురిశాయి. హైదరాబాద్ నగరంలోని లింగంపల్లి, కూకట్‌పల్లి, ప్రగతినగర్, పటాన్ చెరు, చందానగర్, మియాపూర్ ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిశాయి. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మణికొండ ప్రాంతాల్లో వాతావరణం చల్లబడి అక్కడక్కడ జల్లులు పడ్డాయి. పాతబస్తీలోనూ తేలికపాటి జల్లులు కురిశాయి.

# ఇందిరమ్మ ఇళ్లపై ఆసక్తి చూపని గ్రామస్తులు



**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. లబ్ధిదారులను ఎంపిక చేసి ఐదు నెలలు గడిచినా, ఆర్థిక స్థోమత లేక, వర్షాకాలంలో ఎక్కడ ఉండాలనే భయంతో చాలామంది నిర్మాణాలు ప్రారంభించలేదు. ఇల్లు కట్టుకోని వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేస్తామని అధికారులు తెలిపారు, అయితే పాత లబ్ధిదారులు ఎప్పుడైనా ముందుకొస్తే వారికి మంజూరు చేస్తామని చెప్పారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంతిళ్లు నిర్మించి ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం ఆదిలాబాద్ జిల్లాలో అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసి 5 నెలలు గడిచినా.. చాలా మంది నిర్మాణ పనులను ప్రారంభించలేదు. మరీ ముఖ్యంగా సొంత ఖర్చులతో ఇళ్లను నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడం, వర్షాకాలంలో ప్రస్తుతం నివాసం ఉంటున్న పాకలను తొలగిస్తే ఎక్కడ ఉండాలనే భయం వంటి కారణాలతో చాలా మంది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇలాంటి వారికి ఐకేపీ ద్వారా రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు లోన్ ఇచ్చేందుకు కూడా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ ఆ రుణం తీసుకునేందుకు చాలా మంది లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. ప్రస్తుతం నివసిస్తున్న పాకలను తొలగిస్తే.. ఇప్పుడు వర్షాకాలంలో ఎక్కడ నివసించాలనే బెంగతో అక్కడి జనం ఆసక్తి చూపడం లేదని పలుచోట్ల అధికారుల దృష్టికి వచ్చింది. మరోవైపు గ్రామాల్లో ఇళ్లు అద్దెకు దొరకడం చాలా కష్టంగా మారిందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడతలో 17 మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశారు. జనవరి 26వ తేదీన మండలానికి ఒక గ్రామం చొప్పున ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు మంజూరు పత్రాలు అందించారు. ఇప్పటికీ లబ్ధిదారులు పనులు ప్రారంభించకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు వారితో తరచూ సంప్రదింపులు జరుపుతునే ఉన్నారు. వారు మాత్రం రేపు, మాపు అంటూ వాయిదా వేస్తూ కాలం గడిపేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారుల ఆదేశంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి ఆసక్తి లేని లబ్ధిదారుల పేర్ల జాబితాను ఎంపీడీఓల నుంచి సేకరించారు. జిల్లాలోని ఏజెన్సీ పరిధిలోకి వచ్చే నార్నూర్, ఉట్నూర్, గాదిగూడ, సిరికొండ మండలాల్లో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళు నిర్మించుకోవటం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది. భోరజ్ మండలం పిప్పర్‌వాడలో 46 మంది.. మావల మండలం వాఘాపూర్‌లో 45 మంది.. తాంసి మండలం హస్నాపూర్‌లో 26 మంది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు ఆసక్తి లేనట్లు అధికారులు గుర్తించారు. ఇక బేల మండలం దోప్టాలో 83 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా.. అందులో సగం మంది ఇంకా నిర్మాణ పనులు మొదలుపెట్టలేదు. వారిలో 30 మందికి అసలు ఇల్లు నిర్మించుకునేందుకు.. ఆసక్తి లేదని అధికారులు గుర్తించారు. బోథ్ మండలం కుచులాపూర్‌లో 232 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా.. సగానికంటే ఎక్కువ ఇళ్ల పనులు ఇంకా ప్రారంభించనే లేదు. ఇక్కడ 142 మంది వరకు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదని అధికారుల పరిశీలనలో వెల్లడైంది. ఇక ఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై జడ్పీ సీఈఓ (ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేకాధికారి) జితేందర్‌రెడ్డి స్పందించారు. ఇళ్లు నిర్మించుకోని వారికి రద్దు చేయడం అంటూ ఏమీ ఉండదని.. ఎంపీడీఓ లాగిన్‌లో వారి పేర్లు యథావిధిగా ఉంటాయని తెలిపారు. ఎప్పుడైనా ఆసక్తి ఉంటే ముందుకొస్తే జిల్లా కలెక్టర్ లాగిన్‌కు పంపించి ఇల్లు మంజూరు చేస్తామని తేల్చి చెప్పారు. ఆలోగా అదే స్థానంలో కొత్తవారిని ఎంపిక చేస్తామని వెల్లడించారు.

# మళ్లీ తెలంగాణకు ఐఏఎస్ ఆమ్రపాలి.



**ఆకాంక్ష :** ఇంతకుముందు తెలంగాణలో పనిచేసి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన ఐఏఎస్ అధికారిని ఆమ్రపాలి మళ్లీ తెలంగాణకు రానున్నారు. ఈ మేరకు ఆమెను తెలంగాణ కేడర్‌కు కేటాయించారు. కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఆమ్రపాలి.. తనను తెలంగాణ కేడర్‌కు కేటాయించాలని అభ్యర్థించారు. దీనిపై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ ( లో కూడా వాదనలు జరిగాయి. క్యాట్ ఆమె అభ్యర్థనను తిరస్కరిస్తూ, ఆమెను ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు తిరిగి వెళ్లాలని ఆదేశించింది. ఇంతకుముందు తెలంగాణలో పనిచేసి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన ఐఏఎస్ అధికారిని ఆమ్రపాలిని.. మళ్లీ తెలంగాణ కేడర్‌కు కేటాయించారు. ఈ మేరకు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ ఆమ్రపాలిని కేటాయించింది. నాలుగు నెలల క్రితం ఆమె డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సొనెల్, ట్రైనింగ్ (%ణశ్రీు%)కి దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో సీఏటీ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడు ఆమ్రమపాలి బదిలీ అధికారికంగా ఖరారైంది. ఆమెను అక్టోబర్ 2024లో ఆంధ్రప్రదేశ్‌కు పంపారు. కాగా, గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తమను తెలంగాణకే కేటాయించాలన్న పలువురి అభ్యంతరాలనూ తిరస్కరించింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాట, రొనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ప్రశాంతి ఏపీలో రిపోర్టు చేశారు. తాజాగా మళ్లీ ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయించడం గమనార్హం. 2014లో రాష్ట్ర విభజన సమయంలో అఖిల భారత సర్వీసుల (ఐఏఎస్, ఐపీఎస్) అధికారులను రెండు రాష్ట్రాలకు కేటాయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇది కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ (%ణశ్రీు%) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కేటాయింపుల సమయంలో, అనేక మంది అధికారులు.. తాము కోరుకున్న రాష్ట్ర కేడర్‌లోనే తమను ఉంచాలని అభ్యర్థించారు. కొందరు సొంత ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వగా, మరికొందరు పనిచేస్తున్న ప్రాంతాన్ని బట్టి కోరుకున్నారు. ఆమ్రపాలి కాటా 2010 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి. ఆమెను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించారు. అయితే, ఆమె తెలంగాణ కేడర్‌లోనే కొనసాగాలని కోరుకున్నారు. ఆమె తల్లిదండ్రులు హైదరాబాద్‌లో నివసిస్తుండటం వల్ల ఇక్కడే పనిచేయాలని అభ్యర్థించారు. తనను తెలంగాణ కేడర్‌కు మార్చాలని కోరుతూ ఆమ్రపాలి కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (%జూు%)లో పిటిషన్ దాఖలు చేశారు. ఆమెతో పాటు మరో 10 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా ఇదే తరహా అభ్యర్థనలతో %జూు%ని ఆశ్రయించారు. దీనిపై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (%జూు%)లో కూడా వాదనలు జరిగాయి. క్యాట్ ఆమె అభ్యర్థనను తిరస్కరిస్తూ, ఆమెను ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు తిరిగి వెళ్లాలని ఆదేశించింది. 27 అక్టోబర్ 2024న ఆమె ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (%ూూుణజ%) వైస్ చైర్మన్, ఎండీగా నియమితులయ్యారు. తాజాగా సీఏటీ మళ్లీ ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయించింది.



# నన్ను బయటకు పంపించి.. అమ్మను చంపేసింది.. జీడిమెట్ల హత్య కేసులో సంచలన నిజాలు!



**ఆకాంక్ష :** జీడిమెట్లలో 16 ఏళ్ల కూతురు తన ప్రియుడితో కలిసి కన్నతల్లినే హతమార్చిన ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అసలేం జరిగిందో నిందితురాలు చెల్లి చెప్పింది. పక్కా పథకం ప్రకారమే తన అక్క.. ఆమె ప్రియుడితో కలిసి తన తల్లిని చంపేసిందని తెలిపింది. తనకు ఏవేవో మాటలు చెప్పి బయటకు పంపించారని చెప్పింది. తాను వచ్చి చూసేసరికి రక్తపు మడుగుల్లో తన తల్లి ఉందని వెల్లడించింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జీడిమెట్ల ప్రాంతంలో ప్రియుడితో కలిసి ఓ16 ఏళ్ల అమ్మాయి కన్న తల్లిన హత్య చేసిన సంగతి తెలిసిందే. ఆ దారుణ ఘటనకు సంబంధించి తాజాగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితురాలి చెల్లిలే స్వయంగా తన అక్కపై తీవ్ర ఆరోపణలు చేసి.. అసలు విషయాన్ని బయటపెట్టింది. 'మా అక్కనే మా అమ్మను పథకం ప్రకారం చంపేసింది' అంటూ చెప్పింది. 'నాకు మాయమాటలు చెప్పి బయటకు పంపింది. తిరిగి వచ్చేసరికి అమ్మ రక్తపు మడుగులో ఉంది' అంటూ వెక్కివెక్కి ఏడ్చింది. హత్యకు గురైన మహిళ చిన్న కూతురు తెలిపిన వివరాలు అందరిని షాక్‌కు గురి చేస్తున్నాయి. "మా అక్క నాకు మాయ మాటలు చెప్పి ఇంటి నుంచి బయటకు పంపించింది. నేను తిరిగి ఇంటికి వచ్చేసరికి మా అమ్మ రక్తపు మడుగులో పడి కొట్టుకుంటోంది" అంటూ కన్నీరుమున్నీరయ్యింది. "మా అక్కనే శివ అనే అబ్బాయితో మా అమ్మను కొట్టించింది. అమ్మ ప్రాణాలతో ఉందని తెలిసి, మళ్లీ శివను రమ్మని చెప్పింది. దీంతో అతను మళ్లీ వచ్చి మా అమ్మ మెడకు చున్నీ బిగించి, ఊపిరాడకుండా చేసి చంపేశారు" అని నిందితురాలి చెల్లి వెల్లడించింది. అయితే ఆ సమయంలో తనను బయటకు వెళ్లనివ్వలేదని, పోలీసులకు ఫోన్ చేయనివ్వలేదని ఆమె తెలిపింది. తన అక్క పక్కా పథకం ప్రకారమే అమ్మను చంపేసిందని చెప్పింది. నిందితురాలి చెల్లెలు చెప్పిన మరో కీలక విషయం వెల్లడించింది. నిందితురాలికి శివ అనే అబ్బాయి ఇన్‌స్టాగ్రామ్‌లో 8 నెలల క్రితం పరిచయమయ్యాడని.. అతడు డీజే నడిపేవాడని తెలిపింది. "ఫోన్‌లో మా అక్కడ అతడి ఫోన్ నెంబర్ కూడా శివ డీజే అని సేవ్ చేసుకుంది. అతడితో కలిసే ఇదంతా చేసింది" అని తెలిపింది. ఈ ఘనటపై కేసు నమోదు చేసుకున్న పోలీసుల దర్యాప్తు చేపట్టారు. ఈ హత్య వెనుక ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా, లేక కేవలం ఇన్‌స్టాగ్రామ్ పరిచయమే ఇంతటి ఘాతుకానికి కారణమైందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితురాలు, ఆమెకు సహకరించిన శివను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ కేసుకు సబంధించిన ఇంతకుముందు మృతురాలి అక్క కీలక విషయాలు వెల్లడించారు. ఐదు రోజుల క్రితమే నిందితురాలు ప్రియుడితో వెళ్లిపోయిందని ఆ సమయంలో కేసు నమోదైనట్లు తెలిపింది. ఆ సమయంలో ఇద్దరిని పోలీసులు పట్టుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారని తెలిపింది. ఆ తర్వాత ఆ అబ్బాయిని విడిచిపెట్టినట్లు వెల్లడించింది. తామిద్దరు కలిసి ఉండటానికి అడ్డుచెప్పారనే కోపంలో.. వారు తన చెల్లిని చంపేసినట్లు చెప్పింది.

# ఒకే బైక్‌పై 8 మంది.. వామ్మో ఇదేం పిచ్చి..! ఇలా తయారయ్యారేంట్రా?



**ఆకాంక్ష :** సోషల్ మీడియా రీల్స్ పిచ్చితో యువత ప్రాణాలను పణంగా పెడుతున్నారు. తాజాగా అలాంటి ఘటన హైదరాబాద్‌లో జరిగింది. ఒకే బైక్‌పై ఎనిమిది మంది యువకులు ప్రయాణిస్తూ హల్ చల్ చేశారు. వాహనదారులకు ఇబ్బంది కలిగించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. చివరకు పోలీసుల దృష్టికి వెళ్లడంతో.. బైక్ నంబర్ ఆధారంగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే తమతో పాటు పక్కవారినీ ప్రమాదంలో పడేస్తున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సోషల్ మీడియాలో రీల్స్ కోసం నేటి యువత దేనికైనా తెగిస్తున్నారు. లైక్స్, వ్యూస్ కోసం ప్రాణాలకు తెగించి విన్యాసాలు చేస్తున్నారు. రోడ్లపై ప్రమాదకర స్టంట్స్ చేస్తూ తమ ప్రాణాలను పణంగా పెట్టడమే కాకుండా.. తోటి ప్రయాణికుల జీవితాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారు. ఒక్క చేతితో బండి నడపడం, బైక్ వెనుక టైర్ పైకి లేపి విన్యాసాలు, స్పీడ్‌గా వెళ్తూ సడన్‌గా బ్రేకులు వేస్తూ రకరకాల ప్రమాదకర స్టంట్స్ చేస్తున్నారు. వీటన్నింటినీ వీడియోలు తీసి రీల్స్ రూపంలో సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ రీల్స్ పిచ్చి పరాకాష్టకు చేరి.. చాలా మంది ప్రాణాలు కోల్పోవడం, తీవ్ర గాయాలపాలు కావడం చూస్తున్నాం. అయితే తాజాగా అలాంటి ఘటనే హైదరాబాద్‌లో జరిగింది. హైదరాబాద్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ అలాంటి ఘటనే జరిగింది. ఒకే బైక్ పై ఏకంగా ఎనిమిది మంది యువకులు ప్రయాణం చేస్తూ కలకలం సృష్టించారు. ప్రమాదకరంగా ప్రయాణం చేయడమే కాకుండా.. వాహనదారులనూ ఇబ్బందికి గురిచేశారు. బైక్‌పై ఇద్దరి కంటే ఎక్కువ మంది వెళ్లకూడదనే రూల్ ఉన్నా.. దాన్ని అతిక్రమించి ఎనిమిది మంది ప్రయాణించారు. అయితే దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయి పోలీసుల దృష్టికి చేరింది. ఆ వీడియోలు కనిపిస్తున్న బైక్ నంబర్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణించింది అంతా యువకులే కావడం గమనార్హం. ఈ మధ్య కాలంలో యువతలో నేర ప్రవృత్తి గణనీయంగా పెరిగిపోతోంది. తాజాగా హైదరాబాద్‌లోని జరిగిన ఓ ఘటనే అందుకు నిదర్శనం. జీడిమెట్ల ప్రాంతంలో పదో తరగతి చదివే 16ఏళ్ల బాలిక.. ప్రేమకు అడ్డొస్తోందని తల్లినే హతమార్చింది. ప్రియుడు, ఆమె సోదరుడితో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టింది. బాధితురాలు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మునిమనవరాలు అని తెలుస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆధునిక పోకడ, ఆర్థిక- సామాజిక ఒత్తిళ్లు, మోడర్న్ లైఫ్‌స్టైల్‌తో పాటు సాంకేతిక విప్లవం.. యువతలో సరికొత్త సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఇవన్నీ యువతలో నేర ప్రవృత్తి పెరగడానికి దారితీస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి దొంగతనాలు, కొట్లాటల నుంచి.. హత్యలు, సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వంటి వాటిలో కూడా యువత హస్తం ఉంటోంది. ఇది భవిష్యత్ సమాజానికి ప్రమాదకరంగా పరిణమించే అవకాశం ఉంది. అయితే యువతలో నేర ప్రవృత్తిని అరికట్టడం కేవలం ప్రభుత్వానికో, పోలీసులకో సంబంధించిన పని కాదు. ఇది సామాజిక బాధ్యత. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే ఆరోగ్యకరమైన, నేర రహిత సమాజాన్ని నిర్మించగలం. లేకపోతే, భవిష్యత్తు తరాలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం లేకపోలేదు.